విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, సెప్టెంబర్ 2025

గొడిగనూరులో వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని గొడిగనూరు గ్రామం బీసీ కాలనీలో వైద్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ నెల 23న విశాలాంధ్రలో ప్రచురితమైన గొడిగనూరులో విషజ్వరాల విజృంభణ కథనానికి స్పందించిన ఆళ్ళగడ్డ సబ్‌యూనిట్ మలేరియా అధికారి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వైద్యులు తస్లీమా సుల్తానా కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే మురికి నీటి కుంటలో ఆయిల్‌బాల్స్ వేసి మురికి నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లి అబెట్‌ను పిచికారి చేయించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి వడబోసిన నీరు త్రాగాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరాయుడు, ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, సిహెచ్‌ఓ వెంకటమ్మ, ఏఎన్‌ఎం విజయకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి దసరా సెలవులలో గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను డైరెక్టర్ షేక్షావలిరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజేత జట్టుకు, రన్నర్స్ జట్టుకు, వ్యక్తిగత ప్రతిభకు అందించే ట్రోఫీలను నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థులకు బోధిస్తూ, పాఠ్యాంశాలు వివరించడానికి సమాయత్తమవుతూ వృత్తిలో నిమగ్నమైన వారికి ఆటవిడుపుగా క్రీడలు ఏర్పాటు చేయడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మనోహర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్లపైనే మురుగునీరు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని గోరుమానుపల్లి గ్రామంలో సీసీ రోడ్లపైనే మురుగునీరు నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల మురుగునీరు సీసీ రోడ్లపై నిలిచి పోవడంతో పాటు మరికొన్నిచోట్ల సిసి రోడ్లపై పొంగి ప్రవహిస్తున్నది. అసలే వర్షాకాలం కావడంతో వర్షపు నీటితో పాటు డ్రైనేజీ కాలువలోని మురుగు నీరు కూడా రోడ్లపైకి రావడంతో అపరిశుభ్రత నెలకొన్నది. తాడపత్రి, పెట్నీకోట రోడ్డులోని మసీదు సమీపంలో ప్రాథమిక పాఠ శాలకు వెళ్లే రహదారిలో మురుగు అపరిశుభ్రత నెలకొన్నది. చిన్నారులు వృద్ధులు మురుగులో వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతోనే దుస్థితి నెలకొ న్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అపరిశుభ్రతతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు బారిన పడతామోనని చుట్టుపక్కల నివాసులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర కోసం కృషి చేస్తుంటే ఇక్కడ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహ రిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిసి రోడ్లపై మురుగు నీరు నిలచకుండా తగిన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జన్మించిన శిశువులకు వెంటనే జనన సర్టిఫికేట్లు జారీ చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఆసుపత్రుల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకి వెంటనే జనన ధ్రువపత్రం జారీ చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణా విభాగం, జనన, మరణ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇకపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో శిశువు జననం జరిగిన వెంటనే ఆసుపత్రి ద్వారానే రిజిస్ట్రేషన్ పూర్తవ్వాలని, తల్లిదండ్రులు ధ్రువపత్రం కోసం తిరగాల్సిన అవసరం లేకుండా వెంటనే జనన సర్టిఫికెట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానం ద్వారా ప్రతి శిశువు పుట్టిన రోజునే అధికారిక రికార్డుల్లో నమోదు కావడంతో భవిష్యత్తులో చదువు, ఆధార్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ వంటి అవసరాల కోసం ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతి ఆసుపత్రి వార్డులో జనన, మరణ నమోదు సిబ్బందిని ఉంచి, జననం జరిగిన వెంటనే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన జననాలు, మరణాలు ప్రభుత్వము నిర్దేశించిన సమయానికి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారులు డా. వెంకట రమణ, డా.శారదాబాయి, మహిళా శిశు శాఖాధికారి లీలావతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించాలని, నిరుద్యోగ భృతి రూ.3 వేల ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగ రాముడు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల డిఆర్‌ఓ రాము నాయక్‌కు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నాగ రాముడు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగ భృతి రూ.3 వేల తక్షణమే ఇచ్చేందుకు అసెంబ్లీ సమావేశాలు తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని తక్షణమే ఫ్రీజోన్‌గా ప్రకటించాలని, స్థానిక, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు 70శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, లెక్చరర్, టీచింగ్ నాన్ టీచింగ్, లైబ్రరీలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లో భర్తీ చేయాలని, వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని వాలంటీర్లలో విద్యార్హత ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిలను అందుబాటులోకి తెచ్చి ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసి వారి భవిష్యత్తు గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్ శ్రీను, శంకర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

పది తులాల బంగారు చోరీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ మహిళ బ్యాగ్‌లో ఉన్న 10 తులాల బంగారు చోరీకి గురి కావడంతో వెంటనే పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీశారు. జిల్లాలోని బొల్లవరం గ్రామానికి చెందిన నాగమణి తన చెల్లెలు వేల్పనూరు గ్రామంలో దేవునికి చేస్తుండడంతో వేల్పనూరు వెళ్లడానికి నంద్యాల ఆర్టిసి బస్టాండ్‌కు చేరుకుంది. అక్కడ ఆమె మెడలో ఉన్న బంగారు చూసి అక్కడ ఉన్న దొంగలు ఆమెపై నిఘా వేశారు. మెడలో ఇంత బంగారు ఉండగా బ్యాగులో కూడా బంగారు ఉందని గమనించి ఆమె బ్యాగులో ఉన్న 10 తులాల బంగారు ఆభరణాలను చాకచక్యంగా దొంగలు తస్కరించారు. బ్యాగులో ఉన్న బంగారు కనిపించకపోవడంతో లబోదిబోమంటూ బాధిత మహిళ నాగమణి చుట్టుపక్కల వెతికింది, ఎవరో దొంగలించారని గుర్తించి కన్నీరు పెట్టుకుంటూ పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీసింది. వెంటనే పోలీసులకు అధికారులకు ఫిర్యాదు చేయడంతో సిఐ సుధాకర్ రెడ్డి రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

స్లాట్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు, బోయరేవుల, మోతుకూరు అబ్దుల్లాపురం, వేల్పనూరు గ్రామ రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణి స్లాట్ బుకింగ్ ద్వారా రైతులకు మంగళవారం పంపిణి చేస్తున్నట్లు వ్యవసాయ అధికారిణి స్వాతి తెలి పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కూర్చునేందుకు సేమియానా, కుర్చీలు వేయించి రెవిన్యూ పోలీస్, మండల పరిషత్ వారి సహకారంతో పంపిణి చేయడం జరిగింది. తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, వెలుగోడు ఎస్ఐ సురేష్ పర్యవేక్షించారు.

ఎల్ఈడీ వీధిలైట్లతో వెలుగులు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండల కేంద్రంలో ఎల్ఈడీ బల్బులతో మంగళవారం వెలుగులు వెలిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసు మాట్లాడుతూ గ్రామంలో గత కొంతకాలంగా వీధిలైట్లు మరమ్మతులు కారణంగా వెలగడం లేదని, దీంతో గ్రామస్తులు విధుల్లో తిరగాలంటే కుక్కల బెడదతో భయపడి పోయే వారిని, విజయదశమి పండుగ దగ్గర ఉండడంతో గ్రామస్తులు అధికారుల కోరిక మేరకు 33 ఎల్ఈడి వీధిలైట్లను గ్రామంలోని వీధులలో ఉన్న బల్బులను రిపేరు చేయించి స్తంభాలకు అమర్చడం జరిగిందన్నారు. దీంతో ఊరంతా వెలుగులతో నింపడంతో గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి జయరామి రెడ్డి, సర్పంచ్ మేకల ఓబులేసుకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తిగత ఆదాయ సేకరణపై శిక్షణ

విశాలాంధ్ర-వెలుగోడు: వ్యక్తిగత ఆదాయ సేకరణపై ఈ నెల 25, 26 తేదీల్లో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఎంపిడిఓ మధుసూదన రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమానికి సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తప్పక హాజరు కావాలని ఎంపిడిఓ అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నందు శిక్షణ పొందిన శిక్షకులుగా సహాయ ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి పాల్గొంటారన్నారు. పీ4 గురించి సచివాలయం సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చినట్లు ఎంపిడిఓ అన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాడమే లక్ష్యం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ సుంకన్న ఆధ్వర్యం లో డ్రగ్స్ నిర్మలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లాల సెట్‌కూర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కె.వేణుగోపాల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు డ్రగ్స్, గంజాయి, మద్యపానం, సిగరెట్, పాన్ పీడా వంటి వాటికి బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, తన తల్లిదండ్రులు ఎంతో కష్టోర్చి మిమ్మల్ని చదువుకోవడానికి పంపిస్తుంటే మీరు చదువుకోకుండా చెడు వ్యసనాలకు బానిసలై మృత్యువాత పడుతున్నారన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే తమ లక్ష్యాలను ఎంచుకోవాలని తల్లి, తండ్రి, గురువుల పట్ల ఎప్పుడు అమర్యాదగా ప్రవర్తించ కూడదని వారిని పూజించుకోవాలని తద్వారా తమ ఉజ్వల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోగించచ్చని అన్నారు.

పేదరికాన్ని రూపు మాపేందుకే పీ4 సర్వే

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పీ4 విధానాన్ని రూపొందించిందని హౌసింగ్ డీఈ విజయ్ బాబు, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్‌లు పేర్కొన్నారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్, ఎనర్జీ, వ్యవసాయసహాయకులు, విఆర్ఓలు, ఏఎస్ఎంలకు పీ4పై నియోజకవర్గ విజన్ ప్లానింగ్ ఇన్‌చార్జ్ మహబూబ్ భాష ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు అధనంగా సామాజికంగా, ఆర్థికంగా ఉన్నతస్థాయిలో ఉన్న కుటుంబాలు తమ సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా పీ4 విధానం ముఖ్య ఉద్దేశమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్ట్ రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. సర్వేద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్ధవంతమైన ప్రణాళికలు రూపొందించ వచ్చన్నారు. అనంతరం శిక్షకులు ప్రదీప్, సుజాత, ప్రసన్నలు పీ4 సర్వేపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్ఓ దస్తగిరి రెడ్డి, హౌసింగ్ ఏఈ నవీన్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మచారిణిగా భ్రమరాంబ దేవి

విశాలాంధ్ర - శ్రీశైలం : అష్టాదశ శక్తి పీఠంగా జ్యోతిర్లింగా క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల్లో భాగంగా రెండో రోజున మంగళవారం నాడు శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారు బ్రహ్మచారిని అలంకారంలో శివపార్వతులు మయూర వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అర్చక స్వాములు సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. సాయంకాలం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక పూలతో నూతన వస్త్రాలతో అలంకరింపజేయించి, అలంకరణ పూజలను అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు మంగళహారతులు ఇచ్చి గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు. ఈ గ్రామోత్సవంలో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన కళాకారుల విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విశేష కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ఆలయ అర్చక వేద పండితులు, అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు శాంతిరాం ఫార్మసీ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - పాణ్యం: స్థానిక నెరవాడ సమీపంలోని శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని బి.సౌమ్య సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.మధుసూదన శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 18న అనంత పురంలోని అనంతలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన జేఎన్‌టీయూఏ సౌత్ జోన్ కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో బీఫార్మసీ నాలుగో సంవత్సరం చదువుతున్న సౌమ్య అత్యంత ప్రతిభ కనబరిచి జేఎన్‌టీయూఏ సౌత్ జోన్ కబడ్డీ టీంకు ఎంపిక అయిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిక అయినా విద్యార్థిని అక్టోబర్ 29 నుండి వినాయక మిషన్స్, రిసెర్చ్ ఫౌండేషన్ డీమ్డ్ యూనివర్సిటీ, సేలం తమిళనాడులో జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఆర్జియం, శాంతిరాం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఎండీ శివరాం విద్యార్థినిని అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ముని శంకర్, అధ్యాపక, ఆధ్యాపకేతర బృందం క్రీడాకారిణిని అభినందించడం జరిగింది.



SHORT TENDER NOTICE

ALLAGADDA MUNICIPALITY
EXPRESSION OF INTREST (EOI)

Tender Notification No. 05/ALG/ENGG/E1/2025-26, Dt: 23.09.2025.

Sealed Expression of Interest (EOI)is invited from the experienced firms / organizations/academic institution for 3rd party quality control assurance for development works i.e., Roads, Drains, Water supply, Sanitary Work & Electrical works etc., for 2 years in Allagadda Municipality Short Tenders are invited from 24.09.2025 (11.00 AM) to 30.09.2025 (4.30 PM).

Cost of tender schedule Rs.10,000.00/- in shape of DD in favour of Commissioner Allagadda Municipality and Rs. 625/- in favour of Commercial Tax Officer, Kurnool

ELIGIBILITY CONDITIONS

1. The selection of the bidder based on previous experience, lab facilities and experience of technical persons and offered rate.
2. The consultancy firms for Quality Assurance should have minimum of 5 years previous experience in similar assignment. The experience certificate issued by the competent authority either from State Governments / Semi Government/ Public Sector under taken/ Government of India should be produced along with bid for verification
3. The Firm should have rendered TPQTS Service for similar nature of works for the value of Rs. 10.00 lakhs in any one financial year for the last 5 years.
4. A Valid ISO 9001 certificate as consultancy services provider from Government approved / Registered firm/Any Engineering college can apply
5. The Consultancy firm should be in existence at least for the last 05 (Five) years in the field of consultancy for Civil Works.
6. The firm shall have owned or tied up with any laboratory that has accreditation by National Accreditation Board for Testing and Calibration Laboratories (NABL).
7. The Consultancy firm shall have valid GST registration
8. The Firm/Company should have full-filled establishment Lab setup in Nandyal or Kurnool District or should be able to setup the same in Allagadda after award of contract within span of 30 days
9. The Consultant shall be able to appoint one Manager with BE(CIVIL) with 5 years' experience as QC Engineer and two Assistant Mangers with BE(Civil) with 2 years' Experience as QC Engineers and details to be submitted.
10. The bidder shall submit list of lab equipment available in the laboratory
11. The bidder shall have an own fully equipped Quality analysis Laboratory and mobile Laboratory for Quality assurance of Civil. Electrical & Mechanical works to be carried out by Corporation.
12. The tenderer must produce PAN, GST Nos.
13. The consultancy charges will be paid to the bidder on work done value of the work at quoted percentage by bidder.

All documents should be submitted at Allagadda Municipality along with Tender Schedule and other details can be had from the Engineering Section of Allagadda Municipality, Allagadda.

Commissioner Allagadda Municipality reserves the right to cancel, reject or post pone or fix up special conditions for all the bids without assigning any reasons thereof.
Email.ID for Clarifications / Communications: mc.allagadda@cdma.gov.in
Contact No's: 8978885220, 8074658981.

Sd/- P.Kishore
Municipal Commissioner,
Allagadda Municipality.

సెక్యూరిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వము 8 గంటల పని విధానాన్ని ఎత్తివేసి 10 గంటల పని విధానాన్ని ఏర్పాటు చేయాలని జీవో అమలు చేయడం దుర్మార్గమని, వెంటనే వాటిని రద్దు చేయాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన మెడికల్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. సమావేశానికి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.సుశీలమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 10 గంటల పని విధానాన్ని చేయడం కార్మిక వ్యతిరేక చర్య అని, నంద్యాల జిల్లా కేంద్రంలో వందలాది మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.సుశీలమ్మ, అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, కోశాధికారిగా జయరాజుతో పాటు 13 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

మండల టీడీపీ కన్వీనర్‌ల మార్పు

విశాలాంధ్ర - నందికొట్కూరు: మండల టిడిపి కన్వీనర్‌గా మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జూపాడు బంగ్లా మండల టిడిపి కన్వీనర్‌గా గుండ్రెడ్డి మోహన్ రెడ్డిలను రాష్ట్ర టీడీపీ నియమించినట్లు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య తెలిపారు. నందికొట్కూరు నియోజక వర్గంలో మండల టీడీపీ కన్వీనర్ల మార్పు జరిగిందని, అందులో భాగం గానే నందికొట్కూరు మండల టీడీపీ కన్వీనర్ టి.ఓబుల్ రెడ్డి స్థానంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జూపాడుబంగ్లా మండల పార్టీ కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు స్థానంలో గుండ్రెడ్డి మోహన్ రెడ్డిలను పార్టీ నియమించ డంతో మండల గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గిత్త జయసూర్యను గెలిపించడంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు టిడిపి మండల కన్వీనర్‌గా అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పట్టణంలోని డీఎస్పి కార్యాలయం, సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్, వన్ టౌన్, తాలూకా, మహిళా పోలీస్ స్టేషన్, నంద్యాల పోలీస్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే ముందుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ క్వార్టర్స్ వద్ద గల పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్‌ను సందర్శించి ఇక్కడ ఉన్న మందుల వివరాలు, డాక్టర్ల పనితీరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నంద్యాల డీఎస్ పి కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది వివరాలు వారు చేయుచున్న విధుల గురించి ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్, సైబర్ క్రైమ్, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎఎస్పీ ఎం.జావలి ఆల్ఫోన్స్, ట్రైనింగ్ డిఎస్పి రాజసింహారెడ్డి పాల్గొన్నారు.

నూతన వ్యాపారాల నిర్వహణ అభినందనీయం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో నూతన వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజలు అన్నారు. నంద్యాల పద్మావతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎండీ ఫర్నిచర్ షాప్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్తాక్ మౌలానా మాట్లాడుతూ నంద్యాల ప్రాంతం వ్యాపారానికి ప్రసిద్ధి అని, నూతన షాపును ఆదరించాలని కోరారు. అనంతరం షాపు అభివృద్ధికై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫిరోజ్ మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి నగరాలకు దీటుగా అత్యాధునిక ఫర్నిచర్ పరికరాలతో నంద్యాల ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్, మైనార్టీ నాయకులు చాబోలు ఇలియాజ్, ఇమాముల సంఘం అధ్యక్షులు అమ్జాద్ బాష సిద్దికి, మౌలానా అబ్దుల్ హాది, ముస్లిం మత పెద్దలు మౌలానాలు, తదితరులు పాల్గొన్నారు.

ఉబికి వస్తున్న జలం

దాదాపు 30 బోర్లల్లో ఉబికి వస్తోన్న నీరు

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని మూడురాళ్లపల్లె, కేపీ తండా గ్రామాల్లో మోటారు బోర్ల నుంచి నీరు వాటంతట అదే ఉబికి వస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తెలుగు గంగ కాలువకు నీరు వస్తుండడంతో బోర్ల నుంచి నీరు ఉబికి వస్తుంది. మూడురాళ్లపల్లె, కేపీ తండా గ్రామాల్లో తెలుగు గంగ పంట కాలువల గుండా నిరంతరం నీరు ప్రవహిస్తుండడంతో భూగర్భజలాలు అమాంతం పెరిగి, సమీప గ్రామాల్లో దాదాపు 30 బోర్లల్లో నీరు వాటంతట అదే ఉబికి వస్తోంది.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 24, సెప్టెంబర్ 2025

నిరుద్యోగ సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించి, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయడంతో పాటు వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీని వాసులు డిమాండ్ చేశారు. మంగళవారం సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఎం.బీసన్నతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో 2లక్షల 30 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే వాటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగులు అత్యధిక సీట్లలో కూటమి నాయకులను గెలిపిస్తే అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తున్నా నిరుద్యోగుల గురించి పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాల యాలు, డిగ్రీ, జూనియర్ కళాశాలు, ప్రభుత్వ స్కూళ్లలో, లైబ్రరీలలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్న వాటి భర్తీకి ప్రభుత్వం చొరవ చూడకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం కష్టంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లో ఇంత వరకు ఎంతమంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారో తెలియచేయాలన్నారు. పారిశ్రామిక హబ్‌లో ఏర్పాటు చేసే పరిశ్రమలలో స్థానిక యువతకే 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జీవో తేవాలని వారు డిమాండ్ చేశారు, అసెంబ్లీ సమావేశాలు కేవలం అధికార పార్టీ నాయకులను పొగుడుకోవడానికి లేదంటే గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపటమే తప్ప నిరుద్యోగులకు ఏమి చేస్తున్నారనే స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శ్రీకాంత్, రసూల్, రామ్ నాయక్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండా వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సందర్శించారు. గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌లోని అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్, పవర్ హౌస్ తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పనితీరు, రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి, పంపింగ్ ప్రక్రియల గురించి జిల్లా కలెక్టర్ కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. 1680 మెగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే మొట్టమొదటి, అతిపెద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అని, 4 వేల మెగావాట్ల సౌర, వెయ్యి మెగావాట్ల పవన సామర్థ్యంతో కలిపి మొత్తం 6680 మెగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని గ్రీన్ కో అధికారులు కలెక్టర్‌కి వివరించారు. ఇన్‌టేక్ స్ట్రక్చర్‌లు, 2.35 టీఎంసీ నీటి అవసరం, రిజర్వాయర్‌ల మధ్య ఎత్తు వ్యత్యాసాలు, జియో-మెంబ్రేన్ ఫేస్డ్ రాక్‌ఫిల్ డ్యామ్‌ల కోసం తవ్విన పదార్థాల పునర్వినియోగం గురించి గ్రీన్కో అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పవర్‌హౌస్‌ను సందర్శించి, టర్బైన్ కార్యకలాపాలు, హెడ్ తేడాలు, 8 ఫ్రాన్సిస్ టర్బైన్‌ల (240 మెగావాట్ల 6 యూనిట్లు మరియు 120 మెగావాట్ల 2 యూనిట్లు) కాన్ఫిగరేషన్ గురించి కలెక్టర్ ఇంజనీర్లతో సంభాషించారు. కలెక్టర్ స్వయంగా టర్బైన్ మరియు జనరేటర్ అంతస్తులను పరిశీలించారు, సందర్శన సమయంలో ఎగువ రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ చేస్తున్నప్పుడు టర్బైన్ పని చేయడాన్ని ఆసక్తిగా తిలకించారు. ఎగువ జలాశయానికి వెళ్లి, అక్కడ పక్కనే ఉన్న 700 మెగావాట్ల పిన్నాపురం సౌర విద్యుత్ కేంద్రాన్ని వీక్షించారు. సౌర మాడ్యూల్ సామర్థ్యాలు, పవన టవర్ల నిర్మాణ విధానాల గురించి చర్చించారు. పవర్‌హౌస్ పెన్‌స్టాక్ వ్యవస్థ ద్వారా నీరు ఎలా ప్రయాణిస్తుందో ఆమె ఆసక్తిగా పరిశీలించి, పెన్‌స్టాక్‌లు, ఎగువ ఇన్‌టేక్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత, భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటంతో పాటు పనులు సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవాలని గ్రీన్ కో యాజమాన్యానికి సూచించారు. సమర్థవంతమైన భూవినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక సమస్యలను ముందుగానే పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్ట్ పనితీరులోవినూత్నమైన, స్థిరమైన ఇంజనీరింగ్ పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ పిడి శ్రీనివాసరావు, ఏపీడీ శ్రీనివాస్ నాయుడు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా పంటలకు శ్రేయస్కరం

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు రూరల్ : నానో యూరియాతో పంటలకు శ్రేయస్కరమని వ్యవసాయ సంచాలకులు ఎస్.మహ్మద్ ఖాద్రి, ఆచారి తెలిపారు. మండలంలోని గుడికల్ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.మహ్మద్ ఖాద్రి, ఆచారి మాట్లాడుతూ రైతులకు సలహాలు సూచన అందజేయడంతో పాటు ఉల్లి పంట వేసిన రైతులు దాదాపుగా 120 రోజులకు మాత్రమే కోత కాయలని అలా కాకుండా ముందస్తుగా కోత కోయకూడదన్నారు. ఉల్లిగడ్డ సైజు రాదన్నారు. పంటలకు నానో యూరియా మాత్రమే స్ప్రే చేస్తే వందశాతం పంటలు వినియోగించుకుంటాయి. ఏఈలు నరసింహుడు, రసూల్, వినోద్, వీఏఏ హిమబిందు పాల్గొన్నారు.

బసలదొడ్డిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ నారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, నాయకులు బసలదొడ్డి ఈరన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తడిచెత్త పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రజలు ఉపయోగించు కోవాలన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నగరపాలకలో అంగీకార్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0లో భాగంగా అంగీకార్ 2025 అవగాహన కార్యక్రమం కింద నగరపాలక కార్యాలయ ఆవరణలో మంగళవారం మెడికవర్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే మరింత మెరుగ్గా పనిచేయగలుగుతారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు. దీని దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ఉద్యోగుల సంక్షేమంపై శ్రద్ధ చూపుతోందన్నారు. అంగీకార్ కార్యక్రమం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన్షఅర్బన్ 2.0లో ఒక ముఖ్య భాగమని, పేద, బలహీన వర్గాలకు గృహాల కల్పనతో పాటు సమగ్ర సంక్షేమం అందించడమే దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. ఆరోగ్య శిబిరంలో ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, హృదయ సంబంధిత పరీక్షలు, అలాగే సాధారణ ఆరోగ్య సలహాలను వైద్యులు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ డా.పెంచలయ్య, ఎంఐయస్ మధుసూదన్ రెడ్డి, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ విజేతలను అభినందించిన ఆదెన్న..

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి పాలనలోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామకాలు, ఉపాధి కల్పన సాధ్యమైందని మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని మెగా డీఎస్సీ విజేతలు తగరం భాగ్యమ్మ, మద్రి నగేష్, సుమాల కుమార్, మద్రి లోక్ నాథ్, తేజ లను శాలువాలతో, పూలమాలలతో సన్మానించి, అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాక, స్వయం ఉపాధి లేక జగన్ పాలనలో దాదాపు 2400 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్నా రని ఆవేదన చెందారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా అర్ష్ ఉసేని పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత గురించి చర్చించాలి

విశాలాంధ్ర - మంత్రాలయం: రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత సమస్యల గురించి అసెంబ్లీలో చర్చించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు పట్టణ కార్యదర్శి ఎం.రాహుల్‌లు అన్నారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం మండల తహసీల్దారు కె.రమాదేవికి వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎం.విజయ్, పట్టణ ఉపాధ్యక్షుడు కె..చిన్న రాజు, పట్టణ అధ్యక్షుడు ఎం.మురళిలు పాల్గొన్నారు.

పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉంచొద్దు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుచరిత రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామ శివారులో ఉన్న పత్తి పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పంటల పరిరక్షణకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం హులికన్వి గ్రామంలో పంట నమోదును పరిశీలించారు. పంట నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూకిరెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి పంటను పరిశీలించిన తహసీల్దార్

విశాలాంధ్ర - నందవరం: మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలోని తుంగభద్ర నదిని తహసీల్దార్ కె.శ్రీనివాసులు పరిశీలించారు. వివిధ గ్రామాల్లో ఉల్లి పంట పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కారణంగా తుంగభద్ర నదిలో నీటి సామర్థ్యం పెరుగిందని, ప్రజలు, మోటర్లు ఉన్న రైతులు అ అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉల్లి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని, రైతుల అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు మరో శుభవార్త అందిందని, హెక్టర్ కు రూ.50 వేల పరిహారాన్ని కూడా ప్రభుత్వం ప్రకటించిందని, త్వరలోనే వాటికి సంబంధించిన నిబంధన మేరకు ఉల్లి రైతుల వివరాలు సేకరించి, ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు.

నర్సింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర - కర్నూలు: నర్సింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని ఎన్‌టీఆర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ మంగళవారం కర్నూలులోని గీతాంజలి నర్సింగ్ కళాశాలను సందర్శించారు. అక్కడ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతోను విడి విడిగా ముఖాముఖిగా చర్చించి వారి సమస్యలు తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థులు ఆసుపత్రులు, క్లినిక్‌లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో రిజిస్టర్డ్ నర్సులుగా పని చేయవచ్చన్నారు. కళాశాల కరస్పాండెంట్ పెరుగు విజయ్ వర్ధన్ రెడ్డి వైస్ ఛాన్సలర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందచేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

మారేన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద: లింగదహళ్లిలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన మారన్నకుటుంబాన్ని ఆదుకోవా లంటూ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులు, మాల మహానాడు నాయకులు నిరసన చేశారు. పని ఉందంటూ పిలిచిన రైతు ఈడిగ ఈరన్న ఇంటిముందు శవాన్ని పెట్టి మృతుని కుటుంబ సభ్యులు, మాల మహానాడు సంఘం నాయకులు, బంధుమిత్రులు నిరసన చేసి, నినాదాలు చేశారు. మాల మహానాడు సంఘం నాయకులు వెంకట్రాముడు, హరి, మల్లికార్జునలు మాట్లాడుతూ ఇంటి పెద్ద కుటుంబ సభ్యుడు మృతి చెందడంతో భార్య పిల్లలు అనాథలు అయ్యారని, వారి బాగోగులు చూసేవారు కరువయ్యారని, వారికి ఆర్థిక సాయంతో పాటు కుటుంబ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగించే వరకు శవాన్ని ఎత్తలేమంటూ నిరసనకారులు తేల్చి చెప్పారు. దీనితో సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ మృతుడి కుటుంబంతో పాటు రైతు కుటుంబం చర్చించి, సమస్య పరిష్కరించారు. సీఐ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.

వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తా

విశాలాంధ్ర -ఆలూరు : పెండింగ్ ఉన్న వేదవతి ప్రాజెక్టులను, నగరడోణ రిజర్వాయర్ పూర్తి చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, పనులు ప్రారంభించాలా కృషి చేస్తానని నియోజకవర్గ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉండి, వారి అభివృద్ధికి తోడుగా కుటుంబం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. రహదారులు, గ్రామాల్లో తాగునీటి వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. వైకుంఠ శివప్రసాద్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తామని వెల్లడించారు. తమపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కృషి చేసి, పార్టీ అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, ఆస్పరి కృష్ణ, జనసేన కోఆర్డినేటర్ రంజిత్, దేవనకొండ మాజీ జెడ్పిటిసి ఉచ్చిరప్ప పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: అధిక పెట్టుబడులతో పాటు కష్ట నష్టాలను జయిస్తూ సాగు చేసి వచ్చిన పంట దిగుబడులకు కనీస మద్దతుదరా కల్పించక పోవడం సిగ్గుచేటని సిపిఐ ఆదోని మండల కార్యదర్శి కల్లుబావిరాజు విమర్శిం చారు. మంగళవారం ఆదోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందుకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సిపిఐ ఆదోని మండల కార్యదర్శి కల్లుబావి రాజు, రైతు సంఘం ఆదోని డివిజన్ కార్యదర్శి మాదిరి ఎల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, మదిరి శాఖ కార్యదర్శి, అస్లాం మండిగిరి సిపిఐ నాయకులు శేషప్ప మాట్లాడుతూ జిల్లాలో 2025 ఖరీఫ్ పత్తి, ఉల్లి,టమోటా, మిర్చి, కంది, వేరుశనగ, మొక్క జొన్న, ఆముదం, కొర్ర, సజ్జ తదితర పంటలు సాగు చేశారని గుర్తు చేశారు. దాదాపు 40శాతం ఉల్లి, టమోటా పంటలను రైతులు సాగు చేయడం జరిగిందన్నారు. రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలే

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో సెలవు దినాల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ సుధారాణి హెచ్చరించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు పరీక్షలు, శిక్షణలు నిర్వహించిన, ట్యూషన్ పెట్టిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఉత్తర్వు మేరకు అందరూ పాటించాలని ఆదేశించారు.

గిట్టుబాటు ధర లేక ఉల్లిని దున్నేస్తున్న రైతులు

గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను గొర్రెలకు విడిచిన రైతులు

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఉల్లిపంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు ఉషరాణి, దొరబాబు, తలారి మద్దిలేటిలు పోలంలో ఉన్న ఉల్లి పంటను గొర్రెలు మేసేందుకు విడిచిపెట్టారు. కొందరు రైతులు ఉల్లి పంటను ట్రాక్టర్‌తో దున్నేస్తున్నారు. దాదాపు మండలంలో 3500 ఎకరాల ఉల్లి పంట సాగు చేశారు. ఉల్లి పంటతో నష్టపోయాయిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతు దొరబాబు 3 ఎకరాలు పోలంలో ఉల్లి పంటను సాగుచేశాను. ఎకరాకు పెట్టుబడి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. దాదాపు 3 ఎకరాలుగాను రూ.1.50 లక్షల ఖర్చు పెట్టాను. పంట చేతికి వచ్చే సమయంలో దాదాపు 50 రోజులు నుంచి వర్షం పడుతుంది. కనీసం పంట పెరిగి కోసుకొని మార్కట్ పోదాం అంటే అక్కడ గిట్టుబాటు ధర లేదు. ప్రభుత్వం చూస్తే మద్దతు ధర 1200 పెట్టిన మార్కెట్‌లో ఎవరు పలకడం లేదు. చేసేది లేక ఉల్లి పంటను గొర్రెలకు చేయదానికి వదిలేశాను. దీంతో ఉల్లి పంటకు ట్రాక్టర్‌తో దన్నేశాను. ప్రభుత్వం చూస్తే ఒకహెక్టర్‌కు రూ.50 వేల పరిహరం ఇస్తామని చెప్పారు. ఉల్లిపంట వేసిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

రైతు దొరబాబు: నేను 3 ఎకరాల్లో ఉల్లిపంట సాగుచేశాను. గిట్టుబాటు ధర లేక పోవడంతో గొర్రెలకు వదిలేశాను. ఉల్లిపంటకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని కోరారు.

తలారి మద్దిలేటి: నేను రెండు ఎకరాల్లో ఉల్లిపంటను సాగుచేశాను. గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను ట్రాక్టర్‌తో దున్నేశాను. నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరారు.

తేరుబజారులో వర్షం నీటిని తొలగించండి

విశాలాంధ్ర -హొళగుంద: మండల కేంద్రంలోని తేరు బజారులో వర్షం నీటిని తొలగించాలని ప్రజాసంఘాల నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. వర్షం నీరు చెరువులా నిలబడుతున్నాయని, వర్షం నీటిలో విద్యార్థులు దాటుతూ పాఠశాలకు వెళుతున్నారని అన్నారు. వర్షం నీరు అధికంగా నిలబడడం వల్ల వాహనాల రాకపోకల వల్ల దుర్వాసన వస్తుందని, వర్షం నీటి సహాయంతో పిచ్చి మొక్కలు, కంప చెట్లు, పచ్చి గడ్డి విపరీతంగా పెరిగాయని, వీటిలో విషపురుగులు ఉన్నాయని ప్రజలు భయాందోళన చెందారు. తేరు బజారులో నీరు గుంతల్లో నిలబడడం వల్ల దోమలకు ఆవాసంగా మారిందని, దోమలు విపరీతంగా వృద్ధి చెందడం వల్ల డెంగు, మలేరియా వ్యాధులు వచ్చే ప్రమాదముందని ఈబీసీ కాలనీ మహిళలు వాపోయారు. వర్షం నీటిలో పందులు విచ్చలవిడిగా ఉంటున్నాయని అన్నారు. పేరుకే తేరు వీధి అని, వర్షం నీటి వల్ల చెరువుల తలపిస్తుందని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. వర్షాకాలం నుండి వర్షం నీరు గుంతల్లో నిలబడి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తేరు వీధిలో వర్షం నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని కోరుతున్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: డీఎస్సీలో వ్యాయమ ఉపాధ్యాయుడుగా విజ యం సాధించిన కోయిలకొండ కృష్ణ కు గ్రామస్తులు వీరభద్రుడు, మధు, తిరుమలనాయుడు, రంగడు, శివ, కృష్ణ, ప్రసాద్ తదితరులు దుశ్శాలు వతో మంగళవారం సన్మానించారు. సన్మానానికి ఉద్దేశించి వీరభద్రుడు మాట్లాడుతూ మండల పరిధిలోని అమకతాడు గ్రామానికి చెందిన కోయిలకొండ కృష్ణ డీఎస్సీలో టీజీటీలో వ్యాయామ ఉపాధ్యా యుడిగా ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. రైతు కుటుంబంలో జన్మించిన కృష్ణ చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడాల్లో ఎంతో ఆసక్తి ఉండేది అన్నారు. క్రీడల్లో పాల్గొంటూ ప్రతి పని కనపరచి అనేక అవార్డులు తీసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పట్టు వదలకుండా చదివి పరీక్షల్లో 79 మార్కులు సాధించి ఉద్యోగం సంపాదించాడని ఆయన అన్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతుల పేరుతో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్.అల్తాఫ్ బాష డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా సెలవులలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ, ఆర్ఐఓ చెప్పడం జరిగిందన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి దసరా సెలవులలో ఉపశమనం కలిగించేందుకు సెలవులు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు వీరేంద్ర, వినయ్ నాయుడు మునిస్వామి, అభి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల సంబంధిత నేరాలపై అవగాహన

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈగిల్ క్లబ్ మరియు కళాశాల సంయుక్త నిర్వహణలో మాదక ద్రవ్యాల సంబంధిత నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ఇందిరా శాంతి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చెడు అలవాట్లకు లోనుకాకూడని తెలిపారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ఐ సృజన్ కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను, పరిణామాలను విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తుల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, వారి కుటుంబాలు, వ్యవస్థ సైతం దెబ్బ తింటుందని అన్నారు. మాదక ద్రవ్యాల నివారణపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, టోల్ ఫ్రీ నెంబర్ మాదక ద్రవ్యాల నివారణకుగాను, నేరస్థులకు విధించే చట్టాల గురించి అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ ఎలీషా మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, వీటికి అలవాటు పడి, చివరకు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎక్కువగా పరిణతి చెందని విద్యార్థి దశలోనే డ్రగ్స్ లోనుకావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఎసికో ఆర్డినేటర్ డా.ఫక్రున్నిసా బేగం, డా.మాదన్న, డా.సుజాత, షాజిదా బీ, డా.వింధ్య వాసినీ, డా.రోషన్న, డా.దివాకర్, సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో కాసం ఫ్యాషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర - పత్తికొండ: పట్టణంలో కాసంఫ్యాషన్స్ 20వ స్టోర్‌ను మంగళవారం కోర్ట్ సినీ నటులు శ్రీదేవి, రోషన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో కాసంఫ్యాషన్స్ పేరు గాంచిందన్నారు.ఈ స్టోర్ ను పత్తికొండ లో ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. కాసం ఫ్యాషన్స్‌లోని లేడీస్, జెంట్స్ కిడ్స్ వేర్ అంతా కలియతిరిగి సందడి చేశారు. పత్తికొండ చుట్టు పక్కల ప్రాంత వాసులు కాసం ఫ్యాషన్స్‌లో షాపింగ్ చేయాలన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 5 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో 20వ స్టోర్స్ ప్రారంభించాం అన్నారు. తమ వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ ద్వారా ఇప్పటికే సుమారు 10 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, యాంసాని ప్రవీణ్, పుల్లూరు అరుణ్ కుమార్, విశాల్, వరుణ్, అరుణ్, కార్తీక్, కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ఎస్.రామచంద్రా రెడ్డి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, పల్లె ప్రతాప్ రెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి చిన్న మాదన్నకుంట సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: బ్రాహ్మణపల్లి చిన్న మాదన్న కుంట సమస్యను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ సిపిఐ మండల కార్యదర్శి రమేష్ లు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ రైతు సఘం, విద్యార్థి సంఘాల నాయకులు బ్రాహ్మణపల్లి చిన్న మాదన్నకుంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని చిన్న మాదన్న కుంటకు వర్షపు నీరు రాకుండా ఏపీఐఐసీ, రిలయన్స్ కంపెనీలు మట్టిని దాదాపు 50 మీటర్ల వెడల్పుతో వేసినట్లు తెలిపారు. ఈ కుంట ఆధారంగా గ్రామంలో రైతులు దాదాపు 50 ఎకరాల వరి సాగు చేస్తున్నారు. గొర్రెల కాపరులకు ఎద్దులు, ఆవులు, బర్రెలు దాహర్తి తీర్చుకునేందుకు ఈ కుంటానిరే శరణ్యమన్నారు. కుంటకు చేరాల్సిన నీటిని అడ్డకట్టవేయకుండ కాలువలను మళ్లించి, గ్రామానికి నీరు చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూత్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్న సిపిఐ నాయకులు వలి, మధు, వంశీ, మనోహర్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు: ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు నీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామ సమీపంలో ఉన్న జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాంట్ వివరాలను యాజమాన్యం, అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని కలెక్టర్ జైరాజ్ ఇస్పత్ యాజమాన్యంతో ఆరా తీశారు. సీఎస్ఆర్ నిధుల కింద నంద్యాల చెక్ పోస్ట్ వద్ద నిర్మిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం పార్కును అభివృద్ధి చేయాలని జైరాజ్ ఇస్పాత్ కంపెనీ యాజమాన్యాన్ని దేశించారు. ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళాలో భాగస్వాములు కావా లని, ఈ అంశంపై జిల్లా ఉపాధి కల్పన అధికారితో సమన్వయంతో పని చేయాలన్నారు.అనంతరం జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్‌లో జరుగుతున్న స్టీల్ ఉత్పత్తిని కలెక్టర్ పరిశీలించారు. కర్నూలు ఆర్డీఓ సందీప్, ఏపీఐఐసీ జెడ్ఎం మధుసూదన్ రెడ్డి, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్, జైరాజ్ ఇస్పాత్ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 24, సెప్టెంబర్ 2025

ప్రతినెల ఐదో తేదీన అంగన్‌వాడీలకు సరుకులు అందచేయాలి : జేసీ డా.నవ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రతినెల ఐదో తేదీన రేషన్ షాప్ డీలర్లు అంగన్వాడీలకు సరుకులు అందజే యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఐసిడిఎస్, డిఎస్‌డిఓ, డిఎం సివిల్ సప్లై, సిఎస్‌డిటి, సిడిపిఓల సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంగ న్వాడీలోని చిన్న పిల్లలుకు, అంగన్వాడిలోనే భోజనం చేసే గర్భవతులకు నిరంతరాయంగా ఆహారం అందించే దానికి, గర్భవతులు, పాలిచ్చే తల్లులకు నిర్ణీత సమ యంలో ఇంటికి తీసుకెళ్లడానికి వారికి ఇవ్వాల్సిన సరుకులను ప్రతి నెల ఐదో తేదీన్నే వారికి అందజేసే విధంగా జిల్లాలోని అన్ని రేషన్ షాప్ డీలర్‌లకు తెలియజేసే చర్యలు తీసుకోవాలని డిఎం సివిల్ సప్లైస్ వెంకట్ రాముడును ఆదేశించారు. అంగన్వాడిలకు ఇవ్వవలసిన అన్ని సరుకులు మంచి నాణ్యత కలిగి ఉండాలని ముందుగానే స్టాక్ తెచ్చి పెట్టుకోవాలని, వారిని ఇబ్బంది పెట్టకుండా అన్ని సరుకులు ఒకేసారి ఇచ్చే విధంగా డీలర్లను ఆదేశించవలసిందిగా డిఎం సివిల్ సప్లైస్ కు సూచించారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ పీడీ విజయ, డిఎం సివిల్ సప్లైస్ వెంకట రాముడు, డీఎస్‌ఓ కార్యాలయ ఏవో సువర్ణమ్మ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, సిడిపివోలు, సిఎస్‌డిటిలు, అంగన్వాడీలకు కోడి గ్రుడ్ల ను సరఫరా చేసే కాంట్రాక్టర్ లు హాజరయ్యారు.

గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండా వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ కో ఇంటి గ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సందర్శించారు. గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌లోని అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్, పవర్ హౌస్ తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పనితీరు, రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి, పంపింగ్ ప్రక్రియల గురించి జిల్లా కలెక్టర్ కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. 1680 మెగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే మొట్టమొదటి, అతిపెద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అని, 4 వేల మెగావాట్ల సౌర, వెయ్యి మెగావాట్ల పవన సామర్థ్యంతో కలిపి మొత్తం 6680 మెగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని గ్రీన్ కో అధికారులు కలెక్టర్‌కి వివరించారు. ఇన్‌టేక్ స్ట్రక్చర్‌లు, 2.35 టీఎంసీ నీటి అవసరం, రిజర్వాయర్‌ల మధ్య ఎత్తు వ్యత్యాసాలు, జియో-మెంబ్రేన్ ఫేస్డ్ రాక్‌ఫిల్ డ్యామ్‌ల కోసం తవ్విన పదార్థాల పునర్వినియోగం గురించి గ్రీన్కో అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పవర్‌హౌస్‌ను సందర్శించి, టర్బైన్ కార్యకలాపాలు, హెడ్ తేడాలు, 8 ఫ్రాన్సిస్ టర్బైన్‌ల (240 మెగావాట్ల 6 యూనిట్లు మరియు 120 మెగావాట్ల 2 యూనిట్లు) కాన్ఫిగరేషన్ గురించి కలెక్టర్ ఇంజనీర్లతో సంభాషించారు. కలెక్టర్ స్వయంగా టర్బైన్ మరియు జనరేటర్ అంతస్తు లను పరిశీలించారు. సంద ర్భన సమయంలో ఎగువ రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ చేస్తున్నప్పుడు టర్బైన్ పని చేయడాన్ని ఆసక్తిగా తిలకించారు. ఎగువ జలాశయానికి వెళ్లి, అక్కడ పక్కనే ఉన్న 700 మెగావాట్ల పిన్నాపురం సౌర విద్యుత్ కేంద్రాన్ని వీక్షించారు. సౌర మాడ్యూల్ సామర్థ్యాలు, పవన టవర్ల నిర్మాణ విధానాల గురించి చర్చించారు. పవర్‌హౌస్ పెన్‌స్టాక్ వ్యవస్థ ద్వారా నీరు ఎలా ప్రయాణిస్తుందో ఆమె ఆసక్తిగా పరిశీలించి, పెన్‌స్టాక్‌లు, ఎగువ ఇన్‌టేక్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత, భద్రతా ప్రమాణా లకు కట్టుబడి ఉండటంతో పాటు పనులు సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవాలని గ్రీన్ కో యాజమాన్యానికి సూచించారు. సమర్థవంతమైన భూవిని యోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక సమస్యలను ముందుగానే పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్ట్ పనితీరు లోవినూత్నమైన, స్థిరమైన ఇంజనీరింగ్ పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ పిడి శ్రీనివాసరావు, ఏపీడీ శ్రీనివాస్ నాయుడు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

దేవరగట్టు బన్నీ ఉత్సవంపై జిల్లా ఎస్పీతో చర్చించిన ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వచ్చే నెల రెండో తేదీన దేవరగట్టులో జరిగే మాలమల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కోరారు.. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎంపీ ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా దేవరగట్టు బన్నీ ఉత్సవంపై చర్చించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ భక్తులు బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

పీ4పై శిక్షణ

విశాలాంధ్ర - రుద్రవరం: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశం భవనంలో మంగళవారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పీ4పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అరవింద నాయక్, శివకృష్ణ, సుజాతలు బంగారు కుటుంబాలు మార్గదర్శులపై శిక్షణనివ్వడం జరిగిందని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర -హొళగుంద: హొళగుంద మేజర్ పంచాయతీలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రజలు మంగళవారం డిమాండ్ చేశారు. కాలనీలో ఇప్పటి వరకు కొత్తగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు అధికారులు నిర్మించలేక పోయారన్నారు. వర్షానికి మట్టి రోడ్లు జారుతున్నాయని, పెద్ద వర్షానికి వర్షం నీరు ఇండ్లల్లోచేరి, అపార నష్టం కలిగిస్తుందని తెలిపారు. పారిశుద్ధం సిబ్బంది ఇప్పటివరకు కాలనీకి వచ్చి చెత్తను ఎత్తివేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. కాలనీలో వీధి దీపాలు, మంచినీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కాలనీ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

గాయత్రిదేవిగా అమ్మవారు దర్శనం

విశాలాంధ్ర - గూడూరు: శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా సుంకులాపరమేశ్వరి అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం మండలంలోని కె.నాగలాపురంలో వెలసిన శ్రీ సుంకులా పరమేశ్వరి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో చేరుకొని, గాయత్రి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సుంకులాపరమేశ్వరి అమ్మవారికి తమిళనాడుకు చెందిన పురోహితులు ప్రత్యేక పూజలు చేసి గాయత్రి దేవి అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి కేశవ్, భక్తులు మాజీ జెడ్పిటిసి ఎల్.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు గూడూరు కౌన్సిలర్ విధేయుడు, నాగ వెంకటేష్ రంగడు, సుంకుల పరమేశ్వరకి ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రంగడు, లాగ వెంకటేశ్వర్లు కౌన్సిలర్ విజయుడు తదితరులు ఉన్నారు.

కాత్యాయనీ రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: దసరా ఉత్సవాల్లో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి రుద్రాభిషేకం కల్ప పూజ, పసుపుతో కుంకుమార్చన పూజా కార్యక్రమాలు జరపగా సాయంత్రం అమ్మవారు శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయనికి చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్యవైశ్య యువజన సంఘం ప్రసిడెంట్ కర్నాటి అభిలాష్ సంఘ సభ్యులు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

వివిధ అలంకారాల్లో అమ్మవారు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి, ముత్యాలపాడు గ్రామాల్లో వెలసిన మత్కన్యకాపరమేశ్వరిదేవి ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా చాగలమర్రిలో మంగళవారం సావిత్రిదేవి అలంకారంలో, ముత్యాల పాడులో శారదాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులు అలంకారం తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాలపాడు ఆలయ అధ్యక్షులు ముడియం నరసింహారావు, కోశాధికారి మాధవనరసింహయ్య, ఉపాధ్యక్షులు రామకృష్ణ, మంచికంటి సురేష్, కార్యదర్శి ముడియం గోపాల కృష్ణ, ఉపకార్యదర్శి వెంకటరమేష్, ఉభయదారులు ముడియం వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, చిన్నవెంకటేశ్వర్లు, పద్మావతి, చాగలమర్రి అధ్యక్షులు మదల్లపల్లె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవి అలంకారంలో శ్రీ వాసవి మాత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు రెండవ రోజు మంగళ వారం రాత్రి అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో మూలమూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. రాత్రి తమిళనాడు అంబుర్ కు చెందిన సౌందర రాజన్ వాసవి మాతను అన్నపూర్ణా దేవి అమ్మవారిగా అలంకరించి భక్తుల దర్శనార్థం కొలువు మండపంలో ఉంచారు. ఉత్సవాలలో పాల్గొనాలని టీజీ వెంకటేష్ కు ఆహ్వాన పత్రిక అందజేత: ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ను ఆళ్లగడ్డ ఆర్యవైశ్య నాయకులు కర్నూల్లోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆహ్వానించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో టీజీ వెంకటేష్‌ను కలిసి శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి సత్కరించి నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.

సుంకులమ్మ దేవాలయంలో దసరా శరన్నవ రాత్రుల పూజలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సుంకులమ్మ వీధిలో ఉన్న పురాతన సుంకులమ్మ దేవాలయంలో అమ్మవారికి విశేషాలంకారాలతో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు న్యాయవాది గోపిశెట్టి ప్రసాద్, కార్యదర్శి చిమ్మా నాగన్న, గౌరవ సలహాదారు ఎంచెర్ల నరసింహారావు, కోశాధికారి పొన్నపాటి జగన్నాథం, బైగ్గారి ప్రసాద్, బైగ్గారి వెంకట మురళి కృష్ణ తెలియజేశారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దసరా పర్వదినాలలో భక్తులు గ్రామ దేవతగా వందేళ్లకు పూర్వం వెలసిన సుంకుల పరమేశ్వరి అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిరోజు అమ్మవారిని, గుడి ప్రాంగణంలో ఉన్న శివాలయం, సీతా రాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: పట్టణంలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరహరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ దసరా నవరాత్రులు రెండవ రోజు అమ్మవారిని అర్చకులు, శాస్త్రోస్తకంగా ప్రత్యేక పూజలు, భక్తులతో కలిసి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు భక్తులకు అమ్మవారిని శ్రీ బ్రాహ్మచారిణి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారి దర్శనము కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బళ్లారి. వెంకట శేష పాణి, శ్రీరామచంద్రమూర్తి, గజ్జల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఈపూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర -ప్యాపిలి : పట్టణంలో సోమవారం అమ్మవారి శాలలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు వాసవి మాత బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, లలిత సహస్ర పారాయణం, తదితర విశేష పూజలను ఆలయ పురోహితులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు రాజా మురళి, బైసాని సురేష్, రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మస్జీద్-ఏ-ఖాన్ బస్టాండ్ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మస్జీద్ ఏఖాన్‌ఖాలో ఇటీవల ఎన్నికైన నూతన మస్జీద్ కమిటీ సభ్యులను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ మస్జీద్ అభివృద్ధి, పరిశుభ్రత, వసతుల కల్పన తదితర కార్యక్రమాలను నూతన కమిటీ సమర్థవంతంగా నిర్వహిస్తూ ముస్లిం సమాజానికి మంచి సేవలందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, ఖాన్ ఖా మస్జీద్ కమిటీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మహ్మద్ ఇసాక్, అప్సర్ భాష, కార్యదర్శి ఇస్మాయిల్ అలీ, జాయింట్ కార్యదర్శి హిదాయతుల్లా కోశాధికారి జాకీర్ హుస్సేన్, కమిటీ సభ్యులు, మస్జీద్ ఇమామ్ ముఫ్తి అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - నందవరం: మహిళలు ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని టిడిపి మండల అధ్యక్షులు కాసిం వలి, డాక్టర్ శ్రీలేఖలు అన్నారు. మంగళవారం మాచాపురం గ్రామంలో డాక్టర్ శ్రీలేఖ ఆధ్వ ర్యంలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లడుతూ దేశ ప్రదానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని మహిళల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధతీసుకొని, మహిళలు ఆరోగ్యాంగా ఉంటేనే ఆ కుటుంభమంతా సంతోషంగా జీవిస్తుందని, మహిళలు తమ ఆరోగ్యం విషయంలో సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులు అధికంగా ఉన్నాయని, మహిళలు శుభ్రత పాటించి, చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాంగా తీసుకోవాలన్నారు. టిడిపి గ్రామ అధ్యక్షులు రంజాన్, మాజీ టిడిపి అధ్యక్షులు వెంకటరాముడు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, సత్య రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

దసరా బన్నీ ఉత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర - చిప్పగిరి: ప్రతి ఏటా దసరా పండుగ సందర్భంగా దేవరగట్టు శ్రీశ్రీ మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామం నందు ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం నందు దేవరగట్టు శ్రీశ్రీశ్రీ మళ మల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, సోదరుడు బుసినే శ్రీరాములు విడుదల చేశారు. వారు మాట్లా డుతూ దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు ఆలూరు నియోజకవర్గ ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. నేరణికి, నేరణికి తండా కొత్తపేట, దేవరగట్టు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ శ్రామికులకు వయోజన విద్య

విశాలాంధ్ర - వెలుగోడు: చదువు రాని ఉపాధి హామీ శ్రామికులు విద్యావంతులు కావాలని జిల్లా వయోజన విద్యా శాఖాధికారి భాస్కర్ రెడ్డి అన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో మంగళవారం వాలింటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఉల్లాస్ (అక్షర ఆంధ్ర) వాలంటీర్ టీచర్ శిక్షణ కార్యక్రమం ఉపాధి హామీ శ్రామికులకు నేర్పించడానికి చదువుకొన్న మేట్ ద్వారా వయోజనవిద్యా శాఖ వారి సమన్వయముతో నిర్వహించారు. ఉల్లాస్ అక్షరాంధ్ర వాలంటరీల శిక్షణ కార్యక్రమానికి హాజరైన మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ నాగజ్యోతి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు హాజరయ్యారు.

పేదరిక నిర్మూలనకు కృషి చేయడమే పీ4

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలో పేదరిక నిర్మూలనంకు కృషి చేయడమే పీ4 సర్వే లక్ష్యమని డిఎల్డిఓ శివారెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో పి4 సర్వేపై సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంను దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు తమ సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా పి4 విధానం ముఖ్య ఉద్దేశమని వివరించారు. బంగారు కుటుంబాలను ఎలా గుర్తించాలి, మార్గదర్శకులను ఎలా ఒప్పించాలి, ఎలా గుర్తించాలి అనే విషయాలను వివరించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అగ్రిగోల్డ్ డబ్బులు కట్టి నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి, న్యాయం చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, జిల్లా అధ్యక్షులు కరాటే మాబాషలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది మంది ఖాతాదారులకు చెల్లించవలసి ఉన్న సొమ్మును చెల్లించడంలో విఫలమైన అగ్రిగోల్డ్ సంస్థపై న్యాయం కోసం పోరాడుతున్న బాధితులకు న్యాయం చేసేందుకు అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన దాదాపు 390 ఆస్తులను విక్రయించి బాధితులకు వారి సొమ్ము అందించాలని న్యాయస్థానం ఈడిని ఆదేశించి మూడు నెలలు దాటినా దీనిపై బాధితులకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని వారు విమర్శించారు. ఆస్తుల విక్రయం కొరకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పరచి ఆయా కమిటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలని, లక్షలాది బాదిత కుటుంబాలకు వారి సొమ్మును అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సయ్యద్ ఇక్బాల్, కరాటే మాబాష డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి : ఎస్టీయూ



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం ఎస్టీయూ నాయకులు డీఈఓ శ్యాముల్‌ను కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు జరిగాయన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదోన్నతులు బదిలీలు పొందిన ఉపాధ్యాయులు, నంద్యాల జిల్లాలో నలుగురు ఉపాధ్యాయులకు బదిలీల అనంతరం కొత్త పాఠశాలలో పొజిషన్ ఐడీలు రాక గత నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పొజిషన్ ఐడీలు వచ్చేవిధంగా లేదా ఖాళీలు ఉన్న ప్రక్క పాఠశాలలకు బదిలీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డీఈఓను కలసిన వారిలో కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.గోఖారి, రాష్ట్ర పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న సీనియర్ నాయకులు నాగేంద్రప్ప తదితరులు ఉన్నారు.

చిన్నపిల్లల సంరక్షణ సంస్థల పర్యవేక్షణ తరచూ జరగాలి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలో ఉన్న 11 చిన్న పిల్లల సంరక్షణ సంస్థల పర్యవేక్షణ నిరంతరం జరగాలని జాయింట్ కలెక్టం, కమిటీ చైర్మన్ డాక్టర్ బి.నవ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం మిషన్ వాత్సల్య స్కీంలో భాగంగా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ డిస్ట్రిక్ట్ లెవెల్ ఇన్స్పెక్టింగ్ కమిటి మొట్టమొదటి సమావేశంను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య కమిటీ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్, చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 11 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని, ఇందులో 4 రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విని అని, మిగిలిన 7 ప్రైవేటు సంస్థల వారిచే నిర్వ హించబడు తున్నాయని, ఈ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్‌లో పిల్లలకు అందిస్తున్న వసతులు, ఆహారం, సీసీ కెమెరాల ద్వారా పిల్లల రక్షణ చర్యలు, పిల్లలకు ఇస్తున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, చదువు, బట్టలు, పారిశుద్ధ చర్యలు అంతే కాకుండా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్‌లో పని చేస్తున్న సిబ్బంది అక్కడి పిల్లలతో చాలా జాగ్రత్తగా వ్యవరిస్తున్నారా, లేదా అనేది పరిశీలించాలని కమిటికి సూచించారు. కమిటి మెంబెర్ సెక్రటరీ టి.శారద కమిటి సభ్యులు డాక్టర్.ఎం.మంజుష, మెడికల్ ఆఫీసర్, ఎస్.మహ బూబ్ బాష, సైకియాట్రిస్ట్ డాక్టర్ డి.గంగాధర్ నాయక్, సోషల్ యక్టివిస్ట్ రాయపాటి శ్రీనివాసులు హాజరైనారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆదోని కార్యక్రమాన్ని గుడిసి ఆదికృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసే ఆదికృష్ణమ్మ పాల్గొన్నారు. బాలికల జూనియర్, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగిస్తూ చెత్తాచెదారాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గుడిసే కృష్ణమ్మ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రపరచడం, చెత్త వేరు చేయడం పరిశుభ్రతపై అవగాహన పెంపొందించ డమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. స్వాక్ఛభారత్ మిషన్లో వ్యక్తిగతంగా, సమూహంగా పాల్గొని సమాజ పట్ల బాధ్యతలు చూపడం గౌరవనీయమైన పని అన్నారు. స్వచ్ఛభారత్ ప్రజల్లో శుభ్రత బాధ్యతపై స్ఫూర్తిని నింపే అవకాశం కల్పించిందన్నారు. పరిస రాలను శుభ్రంగా పెట్టుకొని ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవడంలో చాలా కీలకంగా ఉండడం మన బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని అందరు దృష్టిలో "క్లీన్ అండ్ ఎవరీ గ్రీన్" అనే కార్యక్రమాన్ని కాలనీలో వార్డులలో పలు ప్రాంతాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ముందుకు రావాలని కోరడమైనదన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శ్రీరాములు, మాజీ ఎంపీపీ మురళి, మాజీ సర్పంచ్ కమిటీ మాధవ్, అమరావతి ఇంటర్నేషనల్ పాఠశాల అధినేత రామకృష్ణ, వడ్డేమాన్ గోపాల్, సాదిక్ వలి, కల్లుబాయి మల్లి, శంకర్, మల్లయ్య, వెంకట్ నారాయణ, లక్ష్మీనారాయణ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లోపాలు లేకుండా ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితా డేటాను 2025 డేటాతో సరిపోల్చే టేబుల్ టాప్ వ్యాయామాన్ని లోపాలు లేకుండా పూర్తి చేయాలని కర్నూలు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. మంగళవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో బీఎల్వోలకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 2025 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 కోసం ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ 2002, 2025 ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించి డేటా మ్యాపింగ్ చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఈ ప్రక్రియను ఈ నెల 25లోపు పూర్తిచేసి, నెలాఖరుకు కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, వాజిద్, ఆర్ఐలు రాజు, సుహైద్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను ఆదుకోండి

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని పీ4 బంగారు కుటుంబాలను ఆదుకోవాలని ఎంపీడీవో విజయ లలిత కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల సచివాలయం సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతుల నిర్వాహకులు నిర్వాహకురాలు లక్ష్మి మాట్లాడుతూ బంగారు కుటుంబం పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. బంగారు కుటుంబాలకు మూల భూత సౌకర్యంతో పాటు అన్ని వసతులు, సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి చేయాలని అన్నారు. బంగారు కుటుంబాలకు 10 అంశాలను తప్పకుండా అందించడానికి అధికారులు కృషి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తరగతుల్లో సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవో విజయ లలిత తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలో ఉల్లి, పత్తి పంటలను సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.రవిప్రకాష్ గౌడ్ రైతులకు కోరారు. మంగళవారం మండలంలోని వర్కూరు గ్రామ పరిధిలోని పంట పొలాల్లో రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ ఉల్లి పంట సాగుచేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ వీఏఏ వినోద్‌తోపాటు గ్రామ రైతులు, బోయ సుధాకర్, లక్ష్మన్న, కౌలుట్లయ్య, వెంకటప్ప, రంగడు, రవి, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ దేవి అలంకారంలో వాసవి మాత

విశాలాంధ్ర-అవుకు: వాసవి కన్యకా పరమేశ్వరి ఆల యంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళ వారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో వాసవి మాతా భక్తులకు దర్శనమిచ్చారు. మల్లెల ప్రభాకర్ గుప్తా ధర్మపత్ని సరోజమ్మ పూజ ఉభయ దారులుగా గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాలేపల్లి నాగేంద్ర, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి, తల్లం సుబ్బా నాగభూషణం, మల్లెల సూర్యనారాయణ, మల్లెల ఆంజనేయులు, బొగ్గరపు రామాంజనేయులు, గూడూరు సుదర్శనం,జీవీ సుబ్రహ్మణ్యం, బొగ్గరపు పద్మనాభం,మల్లెల సునీల్ కుమార్, మేడం సతీష్, మేడం రవిశంకర్, మారం వెంకటరమణ,మల్లెల బాబి, తాలేపల్లి రాజేష్,పెండేకంటి సంతోష్ కుమార్, రావూరి రామయ్య, తల్లం సురేంద్ర, సన్నిధి శివ ,రావూరి ప్రసాద్, సన్నిధి శ్రీనివాసులు, మల్లెల సతీష్ బాబు, తాల్లేపల్లి జనార్దన్, వంకధార సతీష్, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.